

ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడో? : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, ఆడ బిడ్డ నిధి హామీని ఎప్పటి నుంచి అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చేందుకు ప్రధాన కారణం సూపర్ సిక్స్ హామీలన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. ఆడ బిడ్డ నిధి కింద 19 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉన్న ప్రతి మహిళకూ నెలకు రూ.1500 ఇస్తామని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చి 9 నెలలైనా ఇంతవరకు ంండు హామీలు అమలు కాలేదని తెలిపారు. ఇది మహిళలను నమ్మించి మోసగించడం అవుతుందని తెలిపారు. ఇప్పటికైనా రెండు హామీలను ఎప్పటినుండి అమలు చేస్తారో స్పష్టంగా చెప్పాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

పోలీసు, టీచర్, సైన్యం ఉద్యోగాలు మినహా

ప్రభుత్వ ఉద్యోగాలు లేవు

- వ్యవసాయ అభివృద్ధి, ప్రభుత్వ ఉద్యోగాలు లేకుండా దేశాభివృద్ధి అసాధ్యం

- సెల్‌ఫోన్, సినిమాలు యువతను తప్పదోవ పట్టిస్తున్నాయి

- నిరుద్యోగ వ్యతిరేక సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్

ప్రజాశక్తి - కడప అర్బన్

దేశంలో పోలీసు, టీచర్, సైన్యం ఉద్యోగాలు మినహా ప్రభుత్వ ఉద్యోగాలు లేవని, మోడీ మేకింగ్ ఇన్ ఇండియా– 2017 అమలు శూన్యమని, వ్యవసాయ అభివృద్ధి, ప్రభుత్వ ఉద్యోగాలు లేకుండా దేశాభివృద్ధి అసాధ్యం సెల్లు, సినిమాలపై నియంత్రణ లేకపోవడంతో యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ అన్నారు. శుక్రవారం యుటిఎఫ్ మీటింగ్ హాల్‌లో సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ అధ్యక్షతన 'నిరుద్యోగ వ్యతిరేక సదస్సు' నిర్వహించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, డైలీ వేజ్ ఉద్యోగాలు మాత్రమే ఇస్తున్నారని, పర్మినెంట్ ఉద్యోగాలు కనుమరుగు చేశారని విమర్శించారు. 2017 నుంచి మేక్ ఇన్ ఇండియా అమలు చేస్తానని, 2014 ఎన్నికల ముందు దేశవ్యాప్తంగా జరిగిన బహిరంగ సభల్లో ప్రజలకు మోడీ హామీ ఇచ్చారని, ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. 2019 ఎన్నికల ముందు మేక్ ఇన్ ఇండియా నినాదం ఇచ్చి మరొకసారి దేశ యువతను మభ్య పెట్టారని, ఆచరణలో అది బూటకమని తేలిందని వాపోయారు. 2024 ఎన్నికల్లో నరేంద్ర మోడీ పూర్వకపు మాటలు నీటి మూటలని తెలుసుకున్న యువత బిజెపికి ఉన్న 303 ఎంపీ సీట్ల నుంచి 240 సీట్లకు తగ్గించారని తెలిపారు. దేశ ప్రజలు యువత వాస్తవ పరిస్థితుల నుంచి నిర్ణయాలు తీసుకుంటారు తప్ప, భ్రమలు, దీర్ఘకాలం ప్రజలను ప్రభావితం చేయలేవని పేర్కొన్నారు. నేడు సెల్ ఫోన్లు ప్రతిరోజు ప్రతి యువకుడు, యువతి 2018 సార్లు టచ్ చేస్తున్నారని ఒక సర్వేలో తేలిందని, ఇది యువత మానసిక శక్తిని బలహీన పరుస్తూ ఆందోళన గురి చేస్తోందని పేర్కొన్నారు. ఈవిషయం మానసిక శాస్త్రవేత్తలు తెలియజేస్తున్న నేటి యువతలో అవగాహన కలిగించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. సినిమాలు అశ్లీల ఇంటర్నెట్ యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని సందేశాత్మకమైన సినిమాలు సెన్సార్ బోర్డు విస్మరించిందని చెప్పారు. సదస్సులో సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, జిల్లా సీనియర్ నాయకులు ఐ.ఎన్. సుబ్బమ్మ, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాసులు రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని, శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాహుల్, రవి, సిపిఎం ఒంటిమిట్ట, సిద్ధవటం మండల కార్యదర్శులు నరసయ్య, సురేష్ బాబు ప్రసంగించారు. సదస్సులో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకూ సాగునీరు అందించడమే లక్ష్యం

- తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



నీటిని విడుదల చేస్తున్న టిబిపిహెచ్ఎల్ ఛైర్మన్ జోగిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

పులివెందుల నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకూ సకాలంలో సాగు నీటిని విడుదల చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లె మండలంలోని గిడ్డంగివారి పల్లె పంపు హౌస్ నుంచి టి. వెలమవారి పల్లె చెరువుకు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డితో కలిసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి విడుదల ద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతుల బోర్లకు నీరు సమృద్ధిగా లభిస్తుందని చెప్పారు. గత ప్రభుత్వంలో పంపు హౌస్‌లో ఉన్న 5 మోటర్లలో 3 మోటర్లు మరమ్మతులకు గురయ్యాయని చెప్పారు. ప్రస్తుతం రెండు మోటర్లు మాత్రమే పనిచేస్తున్నాయని త్వరలో వాటిని కూడ మరమ్మతు చేయిస్తామని చెప్పారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పంపు హౌస్‌లో మోటర్లు మెయింటినెన్స్‌కు అవసరమైన ప్రత్యేక నిధులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. వేసవిలో నీటి విడుదల వల్ల సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు తొలిగి పోతాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం పాలనలో పంటలు ఎండిపోకుండా ఉండేందుకు నీటిని విడుదల చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం వందల కోట్లు ఖర్చు చేసి మోటర్లు మరమ్మతులు చేపట్టక పోవడం దారుణమని అన్నారు. పిబిసి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్క చెరువుకు నీటిని విడుదల చేసేందుకు బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కృషి చేస్తున్నట్లు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. ప్రతి రైతుకు, ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నట్లు చెప్పారు. అధికారుల సహకారంతో వేంపల్లె పాపాఘ్ని నదికి నీటి విడుదల చేయడానికి కృషి చేసి తాగునీటి ఇబ్బందులు తొలగిస్తామని చెప్పారు. త్వరలో నీటిని విడుదల చేసి పాపాఘ్ని నదిలో భూగర్భ జలాలు పెంచుతామని చెప్పారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామమునిరెడ్డి, పిబిసి ఈఈ రాజశేఖర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న రితీష్‌కుమార్‌రెడ్డి

అనుమతులపై ఢిల్లీ పెద్దలు సానుకూలం : టిడిపి

ప్రజాశక్తి-కాశినాయన

మండల పరిధిలోని కాశినాయన జ్యోతి క్షేత్ర ఆలయ నిర్మా ణం పనుల అనుమతిపై ఢిల్లీ పెద్దలు సానుకూలంగా ఉన్నా రని బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి రితీష్‌కుమార్‌రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం ఆయన జ్యోతిక్షేత్రాన్ని సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాశీనాయన జ్యోతి క్షేత్రం మొదటి నుండి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోనే అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. తన తాత మంత్రి వీరారెడ్డిగా ఉన్నప్పుడు ఇక్కడ అన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తుచేశారు. అనుమతులకు సంబంధించిన ఫైళ్లను, ఆధారాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ ఢిల్లీలోని పెద్దలతో మాట్లాడి అటవీశాఖ అనుమతులు తీసుకొస్తారని ధీమా వ్యక్తం చేశారు. స్థానికులు, భక్తులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. అనంతరం అక్కడ తలనీలాలు తీసుకునే రూములకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఖాది, గ్రామీణ ప్రదేశాల శాఖ చైర్మన్ కె.కె. చౌదరి, టిడిపి నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు రవీంద్రారెడ్డి, నాయకులు రాజారెడ్డి, గురివిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల పౌర్ణమి కల్యాణం

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో వైభవంగా సీతారాముల పౌర్ణమి కల్యాణాన్ని టిటిడి సిబ్బంది, ఆలయ అర్చకులు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ముందుగా సంకల్పం చేసి తర్వాత రక్షాబంధన్ యజ్ఞోపవీతధారణ చేశారు. మహాసంకల్పం తర్వాత కన్యాదానం కార్యక్రమం నిర్వహించి ఉభయ దారులు ఇచ్చినటువంటి పట్టు వస్త్రాలను స్వామి అమ్మవార్లకు దరింపజేసి సీతారామచంద్రుల ప్రవచనం చదివారు. అనంతరం స్వామి అమ్మవార్లకు జీలకర బెల్లం కార్యక్రమం నిర్వహించి మాంగల్య సూత్రధారణ చేశారు. కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు రాఘవాచార్యులు మనోజ్ కుమార్లు నిర్వహించారు కార్యక్రమంలో టిటిడి అధికారులు సెక్యూరిటీ సిబ్బంది పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు



హోలీ సంబరాల్లో చిన్నారులు

ఘనంగా హోలీ సంబరాలు

ప్రజాశక్తి - కడప

కడప నగరం అక్కాయపల్లిలోని వికాస్ హై స్కూల్లో శుక్రవారం హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు రంగులు చల్లుకుని ఎంతో ఉత్సాహంగా సందడి చేసారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సంప్రదాయాలలో హోలీ పండుగ ప్రత్యేక స్థానం సంపాదించిందని తెలిపారు. సామాజిక ఐక్యత, ఆనందం సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం హమీద్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఒంటిపూట బడి

ప్రజాశక్తి - కడప అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడి నిర్వహించాలని డిఇఒ షంషుద్దీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7:45 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అన్ని పాఠశాలలు కొనసాగించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్ష కేంద్రం ఉన్న పాఠశాలలు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అన్ని పాఠశాలల యాజమాన్యాలు పాటించాలని తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని విద్యుత్ రిటైర్డ్ ఉద్యోగుల విశ్రాంతి భవనంలో శారీరక వికలాంగుల ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ హాజరయ్యారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పులిమి జేమ్స్, ప్రధాన కార్యదర్శిగా చిన్నకొట్ట చంద్ర, కోశాధికారిగా బత్తల చంద్రశేఖర్, గౌరవ అధక్షులుగా బి.సుధాకర్, సమాచార కార్యదర్శిగా పి.సుబ్బరాజు, కార్యదర్శులుగా వై.గుర్రప్ప, హెచ్.నరసింహులు, కన్వీనర్‌గా ఎం. రవి శంకర్ రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎల్లయ్య, శారీరక దివ్యంగా ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎన్నికైన నూతన కార్యవర్గం

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలి

- వామపక్ష కార్మిక సంఘాలు నిరసన



నిరసన తెలియజేస్తున్న వామపక్ష కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను ఆపాలని వామపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పరిరక్షణ వేదిక వామపక్ష కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం కడప ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎఐటియుసి, సిఐటియు జిల్లా కార్యదర్శులు నాగసుబ్బారెడ్డి, మనోహర్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం దాదాపు మూడేళ్లుగా కార్మికులు ఆందోళన పోరాటాల నిర్వహిస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కును నిర్వీర్యం చేసే విధంగా సొంత గనుల కేటాయించకుండా నష్టాల బాటలోకి తెచ్చి ప్రయివేటీకరణ చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను తెగ నమ్ముతుందని మండిపడ్డారు. దేశంలోని నవరత్నాలు లాంటి కంపెనీలన్నీ ఆదానీ, అంబానీకి దారాదత్తం చేసేలా బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందు విశాఖ ఉక్కు ప్రవేటీకరణ చేయమని చెప్పి అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం ఇవాళ బడ్జెట్లో నిధులు నామాత్రంగా కేటాయించి విశాఖ ఉక్కును నిర్వీర్యం చేసే విధంగా కుట్ర పందుతున్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విశాఖ ఉక్కు పట్ల స్పష్టత ఇవ్వాలన్నారు. విశాఖ ఉక్కు సొంత గనులు కేటాయిస్తే లాభాల బాటలోకి వస్తుందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది కుటుంబాలు ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రయివేట్ పరం చేస్తే కార్మికులు రోడ్డుపాలు అవుతారని తెలిపారు. ఒకప్పుడు విశాఖపట్నం ఎందరో త్యాగాలు బలిదానాలు చేసి విశాఖ ఉక్కును సాధించుకున్నారని చెప్పారు. నేడు అధికారంలో ఉన్న పాలకవర్గాలు ప్రయివేట్‌పరం చేయడం చాలా బాధాకరమని తెలిపారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రానున్న కాలంలో సమరశీల పోరాటాలకు శ్రీకారం చుడాతామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులు రెడ్డి, ఎఐటియుసి జిల్లా నాయకులు సుబ్బరాయుడు, రామారావు, పుల్లయ్య, అంకుశం, నాగిరెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, మహిళా సంఘం నాయకురాలు భాగ్యమ్మ, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి, సిఐటియు నాయకులు గోపి, స్టీఫెన్, లక్ష్మీదేవి, యువజన సంఘం నాయకులు విజయ్, ఉదయ్ పాల్గొన్నారు.

కూల్చిన కట్టడాలను ప్రభుత్వమే పునర్నిర్మించాలి

ఆశ్రమ అభివృద్ధికి శాశ్వత రక్షణ కల్పించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్



కూల్చిన కట్టడాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కాశినాయన

కాశినాయన మండలం జ్యోతి క్షేత్రంలో ప్రభుత్వం కూల్చి వేసిన కట్టడాలను ప్రభుత్వమే పునర్నిర్మించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి. అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాసులరెడ్డితో కలిసి ఆశ్రమాన్ని సందర్శించారు. అక్కడ చోటు చేసుకున్న పరిస్థితులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భ:గా రాంభూపాల్ మాట్లాడుతూ మాట్లాడుతూ కరువు ప్రాంత రైతుల సాయంతో మూడు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న ఆశ్రమ కట్టడాలను నిర్ధయగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అటవీశాఖ కూల్చివేశారన్నారు. తెలుగుదేశం ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం గత డిసెంబర్ నెలలో ఇచ్చిన ఆదేశాలతోనే కూల్చివేశారని ఆశ్రమ పెద్దలు చెబుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల కూల్చిన కట్టడాలను లోకేష్ డబ్బులతో నిర్మిస్తున్నట్లు ప్రచారం చేయడం అభ్యంతరకరమన్నారు. ప్రభుత్వమే కట్టడాలను పునః నిర్మించి శాశ్వత రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. 12 సంవత్సరాలుగా నిలిచిన గర్భగుడి పనులు ప్రారంభానికి అనుమతులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పేదల ఆకలి తీర్చడానికి రైతులు తాము పండించిన ధాన్యంలో కొంత భాగం ఆశ్రమానికి రాయలసీమ జిల్లాలలోని ప్రజలు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్న అన్నా క్యాంటిన్, డొక్కా సీతమ్మ భోజనాల కంటే ఎన్నో రెట్లు నాణ్యమైన భోజనం ఇక్కడ అందిస్తున్నారని పేర్కొన్నారు. వందలాది ఒంటరి మహిళలు ఈ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారని, ఇలాంటి సేవాకార్యక్రమాలను ప్రోత్సాహించాల్సిన ప్రభుత్వం కూల్చివేత చర్యలకు పాల్పడడం సరికాదు. స్వయం ప్రకటిత హిందూ మత రక్షకుడు పవన్ కల్యాణ్ ఇంతటి దుర్మార్గంపై వారం రోజులుగా స్పందించికపోవడం ఏమిటని ప్రశ్నించారు. కూల్చివేతల్లో కట్టడాలు కోల్పోయిన బాధితులను పరామర్శించారు. ఆశ్రమ పెద్దలతో చర్చించారు. వారి వెంట పోరుమామిళ్ళ మండల కార్యదర్శి ఎన్. భైరవ ప్రసాద్, బి.మఠం కార్యదర్శి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

అట్లూరు : కూల్చిన అన్నదాన ఆశ్రమాలను యథావిధిగా నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాంద్‌బాషా, మండల కార్యదర్శి ఇ. రమణయ్య పేర్కొన్నారు. శుక్రవారం అట్లూరు సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. జ్యోతి క్షేత్రంలో ఉన్న కాశినాయన అన్నదానం సత్రాలను, కట్టడాలను కూల్చడం దుర్మార్గమని పేర్కొన్నారు. భవనాలను కూల్చి లక్షలాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీశారని తెలిపారు. కాశి నాయన ఆశ్రమాలలో మంత్రి నారా లోకేష్ కూల్చిన కట్టడాలను తన సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారని, మాటలకు పరిమితం కాకుండా కట్టడాలు నిర్మించి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు రవిచంద్ర, అట్లూరు గోపయ్య, జి. గోపయ్య పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కరువు : డిసిసి

ప్రజాశక్తి - కడప



మాట్లాడుతున్న విజయజ్యోతి

కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు ఎన్.డి. విజయజ్యోతి అన్నా రు. పోలీసు అధికారినే రక్షించ లేకపోతే సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. విజయనగరం జిల్లా, వేపాడ మండలం, గుడివాడ గ్రామంలోని వేణుగోపాల స్వామి తీర్థం వద్ద విధుల్లో ఉన్న పోలీసు అధికారి దేవిని యువకులు దూషించడం, విధుల్లో ఉన్న మహిళా పోలీస్ అధికారిని జుట్టు పట్టుకొని పక్కకు లాగడం దుర్మార్గమన్నారు. ఆమె భయంతో పక్కనే ఉన్న ఇంట్లోకి వెళ్లి దాక్కున్నారని తెలిపారు. పోలీస్ వ్యవస్థలో మహిళలకు కూడా రక్షణ లేని దుస్థితిని ఈ కూటమి ప్రభుత్వం కల్పించిందని వాపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో సాధారణ మహిళల పరిస్థితి ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. ఇటీవల కడప జిల్లా లో జరిగిన మరికొన్ని ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిగూఢంగా బయటపెడుతున్నాయని పేర్కొన్నారు. కమలాపురంలో గురువారం కారం గూడి లక్ష్మీదేవి అనే మహిళపై దుండగుడు దాడి చేసి బంగారు ఆభరణాలు లూటీ చేశారని, కనిపించకుండా పోయిన కడప బాలాజీ నగర్‌కు చెందిన పెద్దపల్లి మాధవి ఆచూకీ ఇంకా తెలియలేదు అన్నారు. కడప రాజారెడ్డి వీధికి చెందిన కొమ్మ నూరు స్వీటీ అదృశ్యమయ్యారని, ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యా దు చేసిన ఇప్పటి వరకు విచారణలో పురోగతి లేదని వాపోయారు. ఈ ఘట నలు కూటమి ప్రభుత్వంలో మహిళలకు ఏ మాత్రం రక్షణ కల్పించ లేకపోతోందని స్పష్టంగా నిరూపిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే ఈ ఘటనలపై స్పందించి బాధ్యులను శిక్షించాలని, లేదంటే మహిళల రక్షణ కోసం ఆందోళన ముమ్మరం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని చెప్పారు.

ప్రభుత్వ విద్యకు ప్రమాద ఘంటికలు



మాట్లాడుతున్న లెక్కల జమాల్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్ : ప్రస్తుతం అధికారుల సమావేశాలను చూస్తే విద్యా శాఖకు ప్రమాద ఘుడియలు మోగుతున్నాయని, పేద, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు ప్రభుత్వ విద్య బహు దూరమయ్యే ప్రమాద ముందని ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెక్కల జమాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పి.వి.సుబ్బారెడ్డి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జమాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగే సంఘ నాయకుల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశాల్లో ఐదు రకాల బడులను ఏర్పాటు చేస్తున్నామని టీవీల్లో, పత్రికల్లో ఉదరకొడుతున్నారని చెప్పారు. కానీ క్షేత్రస్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంఇఒల సమావేశం చూస్తే పంచాయతీకి ఒక మోడల్ స్కూల్ పేరుతో ప్రాథమిక పాఠశాలలను లేకుండా చేస్తున్నారని వాపోయారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మూడవ తరగతి నుంచి సబ్జెక్టు టీచర్ల బోధనకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 7,580 సెకండ్ గ్రేట్ ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇచ్చినవన్నీ సర్‌ప్లస్ అవుతాయన్నారు. సమావేశంలో దిలీప్ కుమార్, రామలక్ష్మి రెడ్డి, రెహమాన్ పాల్గొన్నారు.

చాపాడు సిడిపిఒపై చర్యలు తీసుకోవాలి

- యూనియన్ గౌరవాధ్యక్షులు మనోహర్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఐసిడిఎస్ పరిధిలో మైదుకూరు ప్రాజెక్టు, జి.వి. సత్రం సెక్టార్ గల్లావాళ్ళపల్లెలో అంగన్వాడీ టీచర్‌గా పని చేస్తున్న శ్రావణిని మెమోల పేరుతో మానసికంగా, రాజకీయ కక్ష సాధింపుల ధోరణితో ఇబ్బందులు గురిచేస్తున్న చాపాడు సిడిపిఒపై చర్యలు తీసుకోవాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు మనోహర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంగన్వాడీ నోటిఫికేషన్ వచ్చే నాటికి శ్రావణి ఉత్తీర్ణత సాధించారని, ఏప్రిల్, మేలో ఉత్తీర్ణత సాధించిన సర్టిఫికెట్ జత చేశారని తెలిపారు. రాజకీయ కక్ష సాధింపుల నేపథ్యంలో శ్రావణిని మెమోల పేరుతో ఇబ్బందులు గురి చేయడం సరైందని కాదని పేర్కొన్నారు. మైదుకూరు సిడిపిఒ ఒరిజినల్ అని సర్టిఫికెట్ ఇస్తే, అందుకు భిన్నంగా చాపాడు సిడిపిఒ ఫేక్ అని ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటన్నారు. ఇప్పటికైనా శ్రావణిని ఇబ్బంది పెడుతున్న చాపాడు సిడిపిఒపై విచారించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సిడిపిఒపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని అప్పటికి పరిష్కారం కాకపోతే ఆందోళన చేస్తామని పేర్కొన్నారు.

పోలీసులు కఠినంగా వ్యవహరించాలి

ప్రజాశక్తి - కడప

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని, వారి వెనుక ఉండి నడిపిస్తున్న నేతలపై పోలీసులు కఠినంగా వ్యవహరించి తగు చర్యలు తీసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా డిమాండ్ చేశారు. వైసిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నిటిని తుంగలలో తొక్కిందని పేర్కొన్నారు. పది నెలల కాలంలో సాధించింది ఏమైనా ఉందంటే అది మద్యం ఏరులై పారేలా చేసిందన్నారు. టన్నుల కొద్ది గంజాయి సరఫరా చేస్తూ విద్యార్థులతో అమ్మకాలు చేయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప నగరం 24వ డివిజన్ టిడిపి ఇన్‌ఛార్జి అశోక్ రెడ్డి జూదం నిర్వహిస్తూ రాయచోటిలో పట్టుబడినట్లు వార్తలొచ్చాయని, జూదం ఆడిస్తూ పట్టుబడ్డ అశోక్ రెడ్డి వైసిపి నేతగా చెప్పడం బాధాకరమైన విషయం అన్నారు. కడప ఎమ్మెల్యే మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులతో కలిసి అశోక్‌రెడ్డి ఫొటో కూడా దిగారని పేర్కొన్నారు. అసాంఘిక శక్తులను అణిచివేసే దిశగా అడుగులు వేయాలని ఈ సందర్భంగా ఎస్పిని కోరామని పేర్కొన్నారు. సమావేశంలో వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు దేవి రెడ్డి ఆదిత్య, కార్పొరేటర్ మహమ్మద్ షఫీ, నగర యువజన విభాగం అధ్యక్షుడు గుంటి నాగేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ తోటా కృష్ణ,సెక్రెటరీ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

దుబాయ్‌లో ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - కడప

వైసిపి ఎన్ఆర్ఐ వింగ్ సభ్యులందరూ కలిసి దుబాయ్‌లోని కరామా ఏరియాలో వైసిపి 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ సయ్యద్ అక్రమ్ మాట్లాడుతూ వైసిపి అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో నడుస్తున్న పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా 50 మందికి పండ్లు పంపిణీ చేసి విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దుబాయ్ ఎన్ఆర్ఐ సభ్యులు చక్రి, ప్రేమ్ , ఫయాం బాయ్, అజీజ్, అబ్దుల్లా, ఇర్షాద్ బాయ్, అనిల్, విజయ్, రఫీక్, బాల యేసు, జోగయ్య, రాము, రమేష్, శ్రీను, భాస్కర్, చిన్నా, గ్రాబ్రేల్, జాన్స్ సన్, సతీష్, విజయ, ప్రభావతి, కుమారి, సునీత, శాంత, శ్రీ లక్ష్మీ, భారతి, లక్ష్మీ, శిరీషా, భారీగా వై.యస్.ఆర్. కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎంపీ అవినాష్‌రెడ్డి

అధైర్య పడకండి.. అండగా ఉంటాం
- ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి- పులివెందుల టౌన్

అధైర్య పడకండి.. అండగా ఉంటామని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపినాయకులు, కార్యకర్తలు, ప్రజలు వారి సమస్యలను ఆయనకు విన్నవించారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని, అ సంక్షేమ పథకాలు కూడా తొలగించే ప్రయత్నం చేస్తున్నారని వైసిపి నాయకులు కార్యకర్తలు ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ మీ అందరికీ అండగా ఉంటామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



మాట్లాడుతున్న రైతుసేవా సమితి జిల్లా అధ్యక్షులు

నదులను కాపాడుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

జిల్లాలోని నదులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఎ.వి..రమణ అన్నారు. రైతు సేవాసమితి మైదుకూరు పట్టణ అధ్యక్షుడు కె. రామ్మోహన్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో శుక్రవారం అంతర్జాతీయ నదుల కార్యచరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రకృతిలో భాగమైన సముద్రపు నీరు, వర్షాకాలంలో ఎక్కడో రాష్ట్రాలు, జిల్లాల ఆవతల కురిసిన వర్షపు నీరు నదుల పేరుతో వందల కిలోమీటర్లు ప్రయాణిస్తాయన్నారు.జీవనం సాగించే ప్రతి ఒక్కరికీ వివిధ రూపాలలో నీటిని అందించే ప్రవాహం పేరే నది అన్నారు. అటువంటి నదులను ఇసుకాసురుల నుండి కాపాడుకోవాల్సిన అందరిపై ఉందని చెప్పారు. కార్యక్రమంలో రైతు సేవాసమితి మైదుకూరు నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు చోక్కం సంజీవ రాయుడు, సమితి సభ్యులు కోటయ్య గారి మురళీ, పిండి మిషన్ సుబ్బరాయుడు, నాగరాజు, సైమన్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు అల్పాహారం

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక పాత గండి రోడ్డులోని మదర్ థెరిస్సా అనాథ ఛారిటబుల్ ట్రస్టులో అనాథ వృద్ధులకు అల్పాహార కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు. కులాయప్ప కుమారుడు సాయికుమార్ పుట్టినరోజు సందర్భంగా అల్పాహారం చేశారు. అనంతరం వృద్ధులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కులాయప్ప మాట్లాడుతూ అనాథ ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తమ కుమారుడి పుట్టినరోజు వేడుకలను వృద్ధుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నంబూరు. పద్మావతి, సుదర్శన్ పాల్గొన్నారు.

గుండెపోటుతో హోమియో వైద్యుడు మృతి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెకు చెందిన హోమియోపతి వైద్యుడు ఫయాజ్ గుండె పోటుతో మృతి చెందారు. దేవాంగుల వీధిలో నివాసం ఉంటున్న వైద్యుడు శుక్రవారం తెల్లవారుజామున ఉపవాసం కోసం లేచి భోజనం చేశారు. కొద్ది సేపటికి గుండెలో నొపన్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలిపిన కొద్ది సేపటికే మృతి చెందాడు. ఫయాజ్ గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలియగానే మాజీ జడ్‌పిటిసి సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి, టిడిపి నేతలు మహమ్మద్ దర్బార్, మహమ్మద్ షబ్బీర్ వెళ్లి నివాళులర్పించారు. ఘటనపై అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, వినయ్, అమర్నాథ్ రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - వల్లూరు

మండల కేంద్రంలోని గణేష్‌పురంలో పోలేపల్లి ట్రస్ట్ ప్రతినిధి వంకదార ఆంజనేయులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బాటసారులకు, ప్రజలకు చలివేంద్రం ద్వారా చల్లటి తాగునీరు అందించడం సంతోషదగ్గ విషయమన్నారు. ప్రతి సంవత్సరమూ వేసవి కాలంలో చలివేంద్రం ద్వారా చల్లటి తాగనీరు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్‌ను అభినందించారు. కార్యక్రమంలో స్థానికులు బాబు, పెంచల్‌రెడ్డి, వేద, సందీప్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)


చలమయ్య, లక్ష్మీదేవి (ఫైల్‌ఫొటో)

మైదుకూరు మండలం కేశలింగాయపల్లె వద్ద శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చలమయ్య(58) లక్ష్మీదేవి(54) దంపతులు దుర్మరణం చెందారు. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన వీరు మైదుకూరు పట్టణంలో నివాసం ఉంటున్నారు. మండలంలోని కేశలింగాయపల్లె వద్ద వ్యవసాయం చేస్తున్నారు. వీరు పొలం పనులు చూసుకొని మైదుకూరుకు వెళుతుండగా సంఘటన చోటు చేసుకుంది. ముందు వైపు వెళ్తున్న లారీకి గొర్రెలు అడ్డు రావడంతో నిలిపారు. ద్విచక్రవాహనంలో వస్తున్న దంపతులు లారీ వెనుకవైపున ఆగారు. వారి వెనుక నుంచి మరో లారీ ఢీ కొంది. రెండు లారీల మధ్య ద్విచక్ర వాహనం నలిగి నుజ్జు అయింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న దంపతులు దుర్మరణం చెందారు. ఇదే ఘటనలో గాయాల పాలైన యువకుడిని చికిత్స నిమిత్తం మైదుకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కింద పడి విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - ముద్దనూరు

ముద్దనూరు నుంచి కొండాపురం వెళ్లే రైలు పట్టాలపై శుక్రవారం విశ్రాంత ఉపాధ్యాయులు భీంచెర్ల శివారెడ్డి (90) రైలు కింద పడి మృతి చెందాడు. ఎర్రగుంట్ల రైల్వే ఎస్ఐ సునీల్ కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. కొర్రపాడు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు శివారెడ్డి ప్రొద్దుటూరులో తన కొడుకుల వద్ద నివాసం ఉంటున్నారు. స్వగ్రామమైన కొర్రపాడుకు అప్పుడప్పుడూ వచ్చి వెళ్తుంటారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం కమ్మవారిపల్లె సమీపంలో ఉన్న పట్టాలు దాటుతుండగా ముంబై నుంచి చెన్నై వెళ్లే ఎక్స్ ప్రెస్ రైలు కింద పడి మృతి చెందాడు. కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రారంభ దశలో 'ఉపాధి' పనులు

ప్రజాశక్తి - చాపాడు


ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

మండల పరిధిలో ఉపాధి హామీ చట్టం ద్వారా పలురకాల పనులు ప్రారంభం అయ్యాయి. ఇంతవరకు కెసి కాలువకు నీరు వస్తుండటంతో ఉపాధి పనులు ఆలస్యం అయ్యాయి. పదుల సంఖ్యలో ఉన్న కూలీల సంఖ్య ఈ నెలలో 4వందల వరకు చేరుకుంది. కూలీలు కూడా ఉపాధి పనులకు హాజరవుతున్నారు. కెసి కెనాల్, వంకలలో పూడికతీత, పంట కాలువలు చేపడుతున్నారు. మార్చి చివరినాటికి ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం పూర్తి అవుతుంది. ఏప్రిల్ మెదటి నుంచి నూతనంగా పనులు ప్రారంభం అవుతాయి. చెరువులలో పూడికతీత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉపాధి ఎపిఒ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. రూ 200 నుంచి రూ.250 వరకు కూలి అందుతుందని కూలీలు తెలిపారు. ఈ నెల చివరికి వెయ్యి మంది కూలీలు పనులకు హాజరౌతారని తెలిపారు. ఏప్రిల్ నెలలో 3వేల మందికి ఉపాధి పనులు చూపుతామని తెలిపారు. జాబ్ కార్డ్ కలిగిన వారికి పనులు చూపుతున్నామని ఎపిఒ తెలిపారు. ప్రస్తుతం గ్రామాలలో ఇంకుడు గుంతల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు.

క్రీడా రంగానికి పూర్వ వైభవం తెస్తాం
- ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

క్రీడారంగానికి పూర్వ వైభవం చేస్తామని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీలో హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 34వ సబ్ జూనియర్‌బాయ్స్ , గర్ల్స్ కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకూ అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఇండోర్ స్టేడియాలు, అవుట్ డోర్ స్టేడియాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి 90 శాతం పనులు పూర్తి చేసిందన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం క్రీడారంగాన్ని ప్రోత్సహించకుండా నిర్వీర్యం చేసిందన్నారు. క్రీడాకారులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా వారిని నిరూత్సాహపరిచిందన్నారు. రాష్ట్రంలో క్రీడారంగం భ్రష్టు పట్టిపోయిందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత క్రీడారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, ముఖ్యంగా విద్యాశాఖామంత్రి లోకేష్ స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4059 ఆట స్థలాలు లేని పాఠశాలలను గుర్తించి ఆట స్థలాల ఏర్పాటుకు జీవోలను తీసుకొచ్చారన్నారు. సిఎం చంద్రబాబునాయుడు అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టారని, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ వంటి పట్టణాల్లో క్రీడారంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రుపొందించారన్నారు. కార్యక్రమంలో క్రీడా శాఖ అధికారులు, సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి
- పవన్ స్కూల్ కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి

ప్రజాశక్తి- కడపఅర్బన్



కార్యక్రమంలో మాట్లాడుతున్న లెక్కల జోగిరామిరెడ్డి

విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నామని పవన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాల 32వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కాయపల్లిలో 1993లో పవన్ స్కూలు స్థాపించామని తెలిపారు. ఆనాడు 20 మంది పదవ తరగతి విద్యార్థులు ఉన్నారని చెప్పారు. వందశాతం ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నేడు ఉన్నత స్థాయికి చేరుకున్నామని తెలిపారు. క్రమశిక్షణలో ఎక్కడ రాజీ పడలేదని చెప్పారు. చుట్టుపక్కల ఎన్నో పాఠశాలలో ఉన్న పవన్ స్కూలుకు ఒక బ్రాండ్ ఉందని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు ఉందని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు ఇప్పటికే 4,5 గ్రాండ్ టెస్టులు రాశారని చెప్పారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని ఆకాంక్షించారు. గత ఏడాది 589 మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఈ ఏడాది దానిని అధిగమించాలని చెప్పారు. పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలకడం బాధగా ఉందన్నారు. ఉన్నత చదువులు ముఖ్యం కాబట్టి ఆశీర్వదిస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న చౌకు ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని తెలిపారు. క్రమశిక్షణ లేకపోతే ఏమి సాధించలేమని చెప్పారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. పట్టుదల, అంకితభావంతో విద్యను అభ్యసించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పైన గౌరవం లేనివాడు ఎందుకు పనికిరాడని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెప్పేందుకు ఎంతో కష్టపడి ఉంటారని చెప్పారు. సెల్‌ఫోన్లు, టీవీలు పక్కన పెట్టి పరీక్షలు బాగా రాయాలని పిలుపునిచ్చారు. దంత వైద్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. చదువు అందరూ చెప్తారని, పవన్ స్కూల్ చదువుతోపాటు క్రమశిక్షణ నేర్పడం ప్రత్యేకత అన్నారు. యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ హెడ్ కళ్యాణి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పాఠశాలను వీడిపోవడం పట్ల బాధపడుతూ ఉంటారని పేర్కొన్నారు. లక్ష్యం లేకపోతే విద్య వృథా అన్నారు. ఎన్నో అవకాశాలు యువతకు ఉన్నాయని తెలిపారు. సెల్‌ను మంచికి ఉపయోగించుకోవాలని సూచించారు. చేసేపని పైన దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. జంక్ ఫుడ్ మానేయాలని తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా బంజారా హోలీ

ప్రజాశక్తి - కడప అర్బన్


హోలీ సంబరాల్లో శివానాయక్ దంపతులు

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ ఐ.శివా నాయక్ ఆధ్వర్యంలో శిల్పారామం దగ్గర ఉన్న గిరిజన భవన్‌లో జిల్లా బంజారాలంతా కలిసి ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మేయర్ సురేష్ బాబు హాజరై మాట్లాడారు. బంజారాలు ప్రతి సంవత్సరం ఐక్యంగా కలిసి హోలీ నిర్వహిం చుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్ర గిరిజన కో - ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ అరుణ్ నాయక్ మాట్లాడుతూ బంజారాలు కాలానికి అనుగుణంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్య క్షులు సుగాలి వెంకటరమణ నాయక్, జిల్లా అధ్యక్షులు జగన్ రాతోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడే రామమూర్తినాయక్, కార్యదర్శులు వెంకట స్వామి నాయక్, అర్జున్ నాయక్, వేణు గోపాల్ నాయక్, గిరిజన ఉద్యోగుల సంఘాల నాయకులు, మహిళా నాయకులు సావిత్రి భాయ్, సరోజ భాయ్ పాల్గొన్నారు.

అత్యాధునిక వైద్య సేవలు అభినందనీయం
వేదాంత ఆస్పత్రి ప్రారంభోత్సవంలో మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా


ఆస్పత్రిని ప్రారంభిస్తున్న యాజమాన్యం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని ఐటిఐ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వేదాంత ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సేవలు తీసుకురావడం అభినందనీయమని మాజీ ఉపముఖ్యంత్రి పేర్కొన్నారు. శుక్రవారం ఆస్పత్రి ప్రారంభోత్సవానికి మేయర్ సురేష్‌బాబుతో కలిసి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి ఇక్కడి ప్రజలు ఇబ్బంది పడకుండా స్థానికంగానే సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులోకి తేవడం హర్షణీయమని చెప్పారు. ప్రజలకు ప్రయాణ, వైద్య, తిండి ఖర్చులు పూర్తిగా తగ్గిపోతాయని తెలిపారు. నిపుణులైన డాక్టర్లు ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉండడం ప్రజలకు వరం అన్నారు. పేదలకు ఆధునిక వైద్యాన్ని అందించే లక్ష్యంతో ఆసుపత్రి నిర్మించడం శుభపరిణామన్నారు. అనంతరం ప్రముఖ వైద్యులు డాక్టర్ క్రాంతి కుమార్, డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ దినేష్ కుమార్ రెడ్డి, డాక్టర్ శ్రీ మాధుర్య, డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ శివ శంకర్ మాట్లాడుతూ జనరల్ మెడిసిన్ సీనియర్ వైద్యులు డాక్టర్ పి.మురళీ మాధవ్ సహాయ సహకారాలతో జిల్లాలోనే అతిపెద్ద విశాలమైన వంద పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు ఇప్పుడు మన వేదాంత ఆస్పత్రిలో అందరికీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యాధునిక క్యాథ్‌లాబ్, బ్రెయిన్, స్పెయిన్‌కి హోల్ ఆపరేషన్లు, అత్యాధునిక లేజర్‌తో కిడ్నీలో రాళ్లు కరిగించుట, అడ్వాన్స్‌డ్ క్రిటికల్ కేర్ విభాగం, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అపార అనుభవం గల డాక్టర్లు, వైద్య సిబ్బంది, వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 24 గంటలు సర్వీస్ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రత్యేక వైద్య సౌకర్యాలు న్యూరో సర్జరీ, కార్డియాలజీ, కిడ్నీ మూత్ర సంబంధిత వ్యాధులు, లాప్రోస్కోపిక్, జనరల్ మెడిసిన్ ఇన్సెంటివ్ కేర్ స్పెషాలిటీ, షుగర్, గుండె శస్త్ర చికిత్స, ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో డాక్టర్ జయ సోమశేఖర్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శివారెడ్డి, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ మహబూబ్, డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ మృదుల, డాక్టర్ రాజా వెంగల్ రెడ్డి, డాక్టర్ సురేంద్రబాబు, డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి, వై.యస్. మనోహర్ రెడ్డి, హరి ప్రసాద్, దుర్గాప్రసాద్, టింబర్ డిపో శీను, గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుబ్బారెడ్డి, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, ఆత్మీయులు పాల్గొన్నారు.


ప్రారంభోత్సవంలో మాజీ డిప్యూటీ సిఎం, మేయర్


సిఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్

ఎన్‌టిఆర్ ఆరోగ్యశ్రీని
సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

పేదలకు ఎన్‌టిఆర్ ఆర్యోశ్రీ ద్వారా ఉచితంగా వైద్యసేవలు పొందాలని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. మైదుకూరు నియోజవకవర్గ పరిధిలో సిఎం సహాయక నిధి కింద 28 మంది బాధితులకు రూ.36.43 లక్షల చెక్కులను శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్‌టిఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అన్ని రకాల సేవలకు ఉచితంగా వైద్యం అందిస్తుందన్నారు. పథకం ద్వారా వైద్య సేవలు అందని వారు ఎవరైనా ఉంటే ఆర్థికంగా నష్టపోకుండా సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం పేదఃలను అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్‌రెడ్డి , మైదుకూరు మండల శాఖ అధ్యక్షులు భీమయ్య, గంజికుంట సర్పంచ్ జయ భారత్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - ముద్దనూరు : సిఎం రిలీఫ్ ఫండ్ పేదల ఆరోగ్యానికి భరోసా అని మండల నాయకులు డాక్టర్ కటికరెడ్డి మధుసూదనరెడ్డి అన్నారు. ఎముకల కేన్సర్‌తో బాధపడుతున్న చిన్నదుద్యాలకు చెందిన కవితకు మంజూరైన రూ. 7 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం తన నివాసం వద్ద మధుసూదనరెడ్డి అందజేశారు. కవిత ఎముకల కేన్సర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. వైద్య ఖర్చుల కోసం సిఎం రిలీఫ్ ఫండ్ దర ఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సహాయ సహకారాలతో బాధితు రాలికి సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో శివశంకర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పాపిరెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక శ్రీకృష్ణ గీత ఆశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి సాధించిందని సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఒంటెరు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన అటానమస్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో అటానమస్ సాధించిన ఏకైక డిగ్రీ కళాశాల వెంకటేశ్వర డిగ్రీ కళాశాలని పేర్కొన్నారు. దీని వల్ల భవిష్యత్‌లో విద్యార్థులు మంచి విద్యాభ్యాసంతో పాటు ఉద్యోగ రక్షణ కూడా పొందేటందుకు మంచి అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు అవసరమైన కోర్సులు ఫ్యాషన్ డిజైనింగ్ కూడా కళాశాలలో ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ అర్కాట వేముల హరి నారాయణ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా కళాశాల విద్యార్థుల అభివృద్ధి కోసం చేస్తున్న కృషికి ఇప్పుడు అటానమస్ రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల విజయంలో తోడున్నటువంటి ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌కు, ఒంటేరు శ్రీనివాసులు రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల కో-ఆర్డినేటర్ గౌరీ శంకర్, ప్రిన్సిపల్ డాక్టర్ ముస్తఫా, వైస్ ప్రిన్సిపల్ శారద భవాని, హెచ్ఒడిలు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

తొందరపాటు సరికాదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్) : విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తొంగపాటు నిర్ణయాలతో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పొడొద్దని టిడిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేష్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 'ఆత్మహత్యలు వద్దు- బతికి సాధిద్దాం అన్న అంశంపై టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చేతన్ కుమార్ రెడ్డి ధ్వర్యంలో అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసిక స్థితి శక్తి సామర్థ్యాలను పరిగణలోకి తీసుకోకుండా తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. తల్లిదండ్రుల ప్రేమ అనురాగాలను పక్కనపెట్టి ఇతరత్రా కారణాలతో జరుగుతున్న ఆత్మహత్య సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ముందడుగు వేసి సదస్సులు అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. కార్యదర్శి అక్షయ్ కుమార్ రెడ్డి, నాయకులు ఫరీద్, ఆసిఫ్, హర్ష నవీన్ పాల్గొన్నారు.

రేపు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి -కమలాపురం టౌన్ : స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా ఈనెల 16న మదర్ థెరిసా సేవా సమితి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్నినిర్వహించనున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు జూటూరు విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవికాలంలో రక్త కొరత నిల్వలు చాలా తక్కువ ఉన్నాయని పేర్కొన్నారు. అందుకనే రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని, యువతీ యువకులు ఉద్యోగులు, వ్యాపారులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు ముందుకొచ్చి రక్త దానం చేసి ప్రాణదాతలుగా కావాలని పేర్కొన్నారు. రక్తదానం చేసేవారు 9160531138, 76739 45613 ,9052097215, 9885326788, 7569888160లలో సంప్రదించాలన్నారు.